కర్నూలు | నంద్యాల
వార్త
26 సెప్టెంబర్, 2024 గురువారం పేజీలు 4

## ప్రజలకు చేరవుగా టిడిపి 100 రోజుల పాలన -ఎమ్మెల్యే బివి

**ఎమ్మిగనూరు. సెప్టెంబర్19 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ప్రజలకు చేరవుగా టిడిపి 100 రోజుల పాలన నడుస్తుందని ప్రతిఒక్కరు అభినందించే దిశగా టిడిపి ప్రభుత్వం అడుగులు వేస్తుందని శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఈసందర్బంగా విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పడిన కేవలం 100రోజులోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసింది వెంటనే డిఎస్ఈ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని జాబ్‌మేళా కార్యక్రమాని ఎమ్మిగనూరు పట్టణంలో వచ్చే నెల 4న ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహిస్తున్నామని కావునా యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దాదాపుగా 17 కంపెనీలు వస్తాయని వాటి ద్వారా 810 మందికి ఉపాధి దోరుకుతుందన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల కర్నూలులో హైకోర్టు బెంచును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని జూనియర్ న్యాయవాదులకు రూ 10వేలు గౌరవవేతనం కల్పించడాన్ని సంతోషిస్తూ పట్టణంలోని న్యాయవాదులతో కలసి సిఎం చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అలగే రాష్ట్ర మైనార్టీ శాఖా మంత్రి ఎన్‌మ్‌డి ఫారుక్ వారితో సమావేశం నిర్వహించి రాష్ట్రం నుండి ప్రతి సంవత్సరం హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ లక్ష వరకు ఆర్థిక సహాయం అందించాలని మసీదులకు మరమ్మతుల కేటాయించాలని ఇమామ్‌లకు గౌరవ వేతనం రూ 5 వేలనుండి రూ 10 వేల వరకు కేటాయించడము



సంతోషింఛ్ దగ్గ విషయమని తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# దళారుల చేతులో.. మొక్కజోన్న రైతులు విలవిల..!

- రోజు ఒక ధర పలుకుతున్న మొక్కజోన్నల వ్యాపారం
- ప్రభుత్వం తక్షణమే మొక్కజోన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి
- రైతుల కష్టాని మింగుతున్న దళారుల దందాను అరికట్టేది ఎవరు
- మూడు రోజుల క్రితం మొక్కజోన్న క్వింటా రూ.2,900లు ఉండేది
- భారీ వర్షాలతో ధర రూ.2,100 నుంచి రూ.1800లు పలుకుతుంది



**రైతన్న కష్టాని దోచుకునేందుకు దళారుల వ్యవస్థ రోజు రోజుకు మితిమీరిపోతుందని చెప్పవచ్చు. మూడు నెలల పాటు పంటను కంటికి కన్నురెప్పాల కాపాడుకోని చివరకు దాన్యం చేతికి వచ్చే సరికి గద్దాల వాలి మొక్కజోన్న రైతుల కష్టాని దోచుకునేందుకు బ్లాక్ దందా వ్యాపారం జోరుగా కొనసాగుతుందని చెప్పవచ్చు. రైతన్నలు భూమిని నమ్ముకొని పండించే పంటలను నేడు దేశ వ్యాప్తంగా రైతే రారాజు కావాలని ప్రభుత్వ ఆశయాలు ఎంతో గొప్పగా ఉన్నాయని... ఒకవైపు దళారి వ్యాపారుల దందా మరో వైపు ప్రకృతి కరునించకపోవడంతో వరదలో మొక్కజోన్న రైతులకు కన్నీటి కష్టాలే మిగిలాయని వాపోతున్నారు.**



**ఆత్మకూరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త:**
ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో మొక్కజోన్న రైతులు పడుతున్న కష్టాలు గిట్టు బాటు ధరలేక దళారులు దండుకుంటున్న అక్రమ వ్యాపారాలు బ్లాక్ దందాలపై పాఠకులకు ప్రత్యేక కథనం.. ఆత్మకూరు వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలో ఖరీఫ్ సిజన్‌లో మొక్కజోన్న రైతులు దాదాపుగా 15వేల హెక్టార్లలో రైతులు సాగు చేశారు. ఆత్మకూరు మండల పరిధిలో 4వేల హెక్టార్లలో మొక్కజోన్న పంటను రైతులు సాగు చేయడం జరిగింది. ఇప్పుడిప్పుడే కోత మొదలై వారం రోజులు కావచ్చినప్పటికి అప్పుడే దళారులు రోజు ఒక్క ధర ఏర్పాటు చేసి మొక్కజోన్న రైతుల కష్టాని దండుకోవడం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పవచ్చు. గుంటూరు, కాకినాడ, నెల్లూరు, విజయవాడ ప్రాంతాల నుంచి మొక్కజోన్న వ్యాపారం కొనసాగించేందుకు పట్టణంలో పలు లాడ్జింగ్‌లలో ఉండి దళారుల చేతులతో వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఒకవైపు ఎడతెరపి లేని భారీ వర్షాలతో మొక్కజోన్న రైతులు ఊహించిన పంట చేతికి రాకపోవడంతో చివరకు చేసిన అప్పులు తీర్చలేక వడ్డీలకే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొక్కజోన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మార్కెట్‌యార్డు పరిధిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గత మూడు రోజుల క్రితం ఆత్మకూరు ప్రాంతంలో మొక్కజోన్న పంట కింట రూ.2900లు ఉండేది వర్షాలు రావడంతో ధర కాస్తా రూ.2100 నుంచి రూ.1800లకు తగ్గిందని రైతులు వాపోతున్నారు. రోజు ఒక ధర చెబుతూ రైతుల నుంచి ఎడ్డెచ్చగా దోచుకుంటున్న దళారుల వ్యవస్థను కట్టుదిట్టం చేయాలంటే ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కలి ్పంచి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విదంగా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

### పది ఎకరాలు కౌలుకు తీసుకోని మొక్కజోన్న పంట సాగు చేసిన రైతు ఉమాపతి...



అధిక వర్షాలు రావడంతో మొక్కజోన్న రైతులకు సాగు చేసిన పెట్టుబడి వచ్చే పరిస్థితి కనిపించలేదని గుర్తు చేశారు. గత సంవత్సరంలో ఎకరాకు 25క్వింటాలు పండించడం జరిగింది. వర్షాలు అధికంగా రావడంతో అనుకున్న పంట చేతికి రాక చివరకు అప్పులు మిగిలాయని కరివేన గ్రామానికి చెందిన కౌలు రైతు ఉమాపతి ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు పది ఎకరాలు కౌలుకు తీసుకోని ముందస్తు కౌలు చెల్లించేందుకు ఎకరాకు రూ.25వేల చొప్పున పది ఎకరాలకు రూ.2,50,000లు కౌలు ముందస్తుగానే చెల్లించానని అన్నారు. విత్తనం వేసిన్నప్పటి నుంచి మందులకు, దుక్కి దున్నడం, కూలీల కలుపులు చేయడానికి అదనంగా మరో రూ.2లక్షలు పెట్టుబడి పెట్టానని తెలిపారు. చివరకు పదిఎకరాలు కౌలుకు తీసుకోని మొక్కజోన్న పంట సాగు చేస్తే కేవలం 20క్వింటాలు మాత్రమే వచ్చాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రూ.4లక్షల 50వేలు పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం మొక్కజోన్న రైతులకు గిట్టుబాటు దర కల్పించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

### భారీ వరదలు రావడంతో మొక్కజోన్న పంట అంతా నాశనం రైతు భూషన్న...



మండల పరిధిలోని కరివేన గ్రామ సమీపంలో భవనాశి వాగుకు పక్కనే 4ఎకరాల భూమిని కౌలుకు తీసుకోని అందులో మొక్కజోన్న పంట సాగు చేయడం జరిగిందన్నారు. భారీ వర్షాలతో భవనాశి వాగు ఉపొంగి వరదలు రావడంతో చేతికి వచ్చిన మొక్కజోన్న పంట అంతా నీటిలో కొట్టుకపోయిందని గుర్తు చేశారు. దాదాపు రూ.3లక్షలు పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. నాలుగు ఎకరాలు కలిపి 120 క్వింటాలు వస్తాయని కష్టపడి పొలంలో రాత్రిపవలు పనిచేశానని అన్నారు. ప్రస్తుతం 4 ఎకరాలు మొక్కజోన్న సాగు చేసిన 25క్వింటాలు పండాయని అన్నారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. లేని పక్షంలో దళారులు రైతుల నుంచి దోపిడి చేయడం మొదలు పెట్టారని గుర్తు చేశారు.



## బాలికల హాస్టల్‌లో మహిళా వార్డెన్.. వికృత చేష్టలు..!

**: వార్డెన్‌పై ప్రిన్సిపాల్‌కు బాలికలు ఫిర్యాదు**

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 25, ప్రభాతవార్త :**
సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు పెచ్చరిల్లిపోతున్నాయి. ముఖ ్యంగా హాస్టళ్లలో వుండే అమ్మాయిలపై మహిళా వార్డెన్లు పాల్పడే ఆక ృత్యాలకు అంతే లేకుండా పోతుంది. కంటికి రెప్పలా కాలపాడాల్సిన సంరక్షకురాలే విద్యార్థునులపై విక ృత చేష్టలకు దిగింది. తల్లిలా బాగోగులు చూసుకుంటుందనుకుంటే కీచకురాలుగా మారింది. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ఆదర్శపాఠశాల బాలికల వసతి గ ృహంలో జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వసతి గ ృహంలో సూమారు 85 మంది బాలికలు వున్నారు. 9,10 తరగతులు, ఇంటర్మిడియేట్ చదువుతున్న విద్యార్థినులు ఉన్నారు. బాలికల వసతి గ ృహంలో మహిళా వార్డెన్ బాలికలపై చేస్తున్న విక ృత చేష్టలతో బాలికలు విస్తుపోతున్నారు. ఆ వార్డెన్ బాలికల ప్రవేట్ పార్ట్స్‌పై చేతులు వేయడం, అసభ్యకరంగా ప్రవర్తిస్తుందని బాలికలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఈ వార్డెన్ ఓ బాలికపై విక ృతంగా ప్రవర్థించడంతో ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా మంగళవారం నాడు వసతి గ ృహంలోనే ఓబాలికలపై అస్యభ్యకరంగా ప్రవర్థించడంతో.. ఆ బాలిక ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసింది.

• వివరాలు 2లో

## జగనన్న కాలనీ పట్టాలను.. సాగుగా మార్చిన ఘనుడు

**: కాలనీ మంచి నీటి టా ్యంకు కబ్జా.. శోద్యము చూస్తున్న రెవెన్యు శాఖ**



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**



అందరికి గూడు వసతి కల్పించాలనే వైసిపి ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి జగన్ పేరు మీద కాలనీలు ఏరా ్పటు శ్రీకారము చుట్టి రాష్ట్ర వ్యాప్తంగా కోట్లు ఖర్చు చేసి జగనన్న కాలనీ కోసం వీలైన చోట బంజరు భూమి వీలుకాని చోట కోట్లు ఖర్చు చేసి భూముల కొనుగోలు చేసి మరి పట్టాలు పంపినీ ఛేశారు. బంజరు భూమి ఉన్న చోట వాటిని లక్షలు ఖర్చు చేసి రోడ్డు మంచి నీటి వసతి కోసం లక్షలు ఖర్చు చేస్తే ఓ ఘనుడు దానికి కబ్జా చేసి సాగుభూమికి నీటి వసతిగామార్చుకున్న రెవెన్యు శాఖ మాత్రము శోద ్యంచూసో ్తంది. అలాంటి ఘటన పెద్దకొపెర్ల గ్రామంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాలోకి వెల్లితే నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలంలోని పెద్దకొపెర్ల గ్రామంలో గత వైసిపి ప్రభుత్వంలో జగన్న గూడు వసతి కల్పిన పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కోట్లు ఖర్చు చేసి ఇల్ల పట్టాలు ఇచ్చి వాటిని గృహాలు కూడా మంజూరు చేశారు చేసి కోట్లు ఖర్చు చేశారు. అందులో బాగంగా పెద్దకొపెర్ల గ్రామంలో సర్వే నుంబరు 245లో బంజరు భూమి కలదుజ ఈ భూమి ఇల్ల స్థలాలకు అమోద యోగ్యము కాక పోయిన కూడా పట్టాలు ఇవ్వడానిక శ్రీకారము చుట్టి ఇచ్చారు. ముఖ్యంగా ఇది గ్రామానిక కిలో మీటరు దూరములో పొలాల మద్యన ఉంది. ఇక్కడ ఇవ్వడానికి కేవలము ఇది బంజరు భూమి కావడమే .ఎక్కడో ఒక చోట స్థలాలు ఇవ్వాలి. కాబట్టి ఇక్కడ 23 మంది లబ్దిదారుకలు ఇళ్ల పట్టాలను పంపినీ చేశారు ఒక్కోక్కరికి 1.5 సెంట్లు పంపిణీ చేశారు. దీనితో పాటు ఇళ్లను కూడా మంజూరు చేశారు. లబ్దిదారులకు ఇష్టము లేక పోయిన బలవంతముగా ఇల్ల నిర్మాణము చేపట్టారు. ఈ కాలనీకి గ్రామంలోని బోరునుండి రూ 30లక్షలు ఖర్చు చేసి పైపు లైను నిర్మాణము చేశారు. అందులో పట్టాల స్థలము ట్యాంకును ఏర్పాట్లు చేసి వాటికి కుళాయి కనెక్షన్‌లు కూడా ఏర్పాటు చేసి బోరునుండి నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే ఇక్కడ కొందరు ఇళ్ల నిర్మాణము చేపట్టి బేస్ మట్టము నిర్మించుకున్నారు. ఇదే సమయంలో 2024 సాదారణ ఎన్నికల కోడ్ రావడముతో ఇల్ల నిర్మాణమునకు బ్రేక్ పడింది. ఇదే అ ఘనుడికి అవకాశముగా మారింది. దీనితో ఉన్న పలంగా తన పొలం పక్కనే ఉన్న జగనన్న కాలనీ పట్టాలను అక్రమించుకుని అందులో తన పొలంలోని వృదా నీరు పోవడానాకి కాలువను ఏర్పాటు చేశారు. ఇంతటితో అగకుండా ఏకంగా జగన్న కాలనీకి ఏర్పాట్లు చేసిన మంచి నీటి ట్యాంకును కబా ్జ చేసి దాని నుండా వచ్చు బోరు నీటికి తాను అక్రమించుకుని సాగు చేస్తున్న బంజరు పొలానిక సాగు నీటి కోసం వాడుతున్నాడు. ఏకంగా మంచి నీటి ట్యాంకును కబ్జా చేసి అక్కడ ఏర్పాటు చేసిన కుళాయిలను విరిచి దరా ్జగా దానికి వాడుకుంటున్నా అక్కడకు నిత్యము వెల్లు విఅర్‌ఓగాని రెవెన్యు శాఖ గాని దాని గురించి పట్టించుకున్న పాపాలేదు. ఈ విషయంపై ప్రబాత వార్త గ్రామ విఅర్‌ఓను వివరణ కోరగా అక్కడి అలాంటి ఏమి లేదు కదా నేను నిన్న మొన్న వెళ్లి వచ్చాను ఎవరు మంచినీటి ట్యాంకును కబా ్జ చేయలేదని చెప్పడము జరిగింది.

## మంచి పరిపాలన దక్షకుడు.. చంద్రబాబు

- అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకు రెండు కళ్లులాంటివి
- 100 రోజుల పాలనలోనే రాష్ట్రం కొత్త పురోగతి
- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధిః**
మంచి పరిపాలన దక్షకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కొనియాడారు. పరిపాలన అనుభవం లేని వ్యక్తి సిఎం అయితే రాష్ట్రం సర్వనాశనమే అని అందుకు గత ఐదేళ్ళ పాలనే ఇందుకు నిదర్శనం అన్నారు. చంద్రబాబుతోనే అభివృద్ధి అని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నంద్యాల నియోజకవర్గం అయ్యలూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగు మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టరు రాజకుమారిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ ్ళలా ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయుడు పాలన చేపట్టారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే గ్రామాలకు అభివృద్ధిలో నూతన పురోగతి కనిపిసో ్తందన్నారు. రాష్ట్రంలో వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా వరదబాధితులకు అండగా నిలబడి ఒక తండ్రిలా ప్రజలను కాపాడారని గుర్తుచేశారు. అప్పుల్లో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌కు అపద్భాంధువుడిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రిగా ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తు వందరోజులు దిగ్విజయంగా పాలన సాగించారని గుర్తుచేశారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామిలను తూచా తప్పకుండా అమలు చేస్తామని గత వైసీపీ పాలనలో రైతులు తీవ్ర కష్టాలు ఎదుర్కొన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చంద్రన్న ప్రభుత్వమని రైతుల కళ్ళల్లో కన్నీళ్ల రాకుండా వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉన్నంత వరకు రాష్ట్రంలో ఆదర్శపాలన కొనసాగుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మిగతా అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు ధీటుగా ఏపీ అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. విజయవాడ వరదబాధితులకు అండగా నిలిచి ఎంతో మానవత్వంతో ఆదుకునేందుకు ముందుకు వచ్చి ముఖ్యమంత్రి సహాయ నిధికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం చంద్రబాబు నాయుడు పరిపాలనలో (100 రోజుల్లో) ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే అక్కడికి వినతులతో వచ్చిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నంద్యాల ఆర్డీఓ మల్లిఖార్జునరెడ్డి, నంద్యాల తహశీల్దార్ ప్రియదర్శిని, ఎంపీడిఓ సుగుణశ్రీ అయ్యలూరు టిడిపి గ్రామ అధ్యక్షులు త్రిలింగేశ్వర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఓబులేసు, మహమ్మద్ అయుబ్, శ్రీనివాసులు, జిలాన్, కరీమ్, మనోహర్‌రెడ్డి, వరమయ్యా, ఖాజా, టైలర్ రషీద్, నాగరాజు, బూత్ కన్వీనర్లు అజీమ్, హాబీబుల్లా, ఫరూక్, శ్రీకాంత్, మహాబూబ్ బాషా, నూర్, వుశేన్‌బాషా, రసూల్, రాము, బాష అయ్యలూరు గ్రామ టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట మునిగిన.. మినుము పంట

**- ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న రైతు**



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్25, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండలంలో మీర్జాపురం, బెలుం, బెలుంశింగవరం, కొలిమిగుండ్ల గ్రామాల్లో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షంతో కొలిమిగుండ్లకు చెందిన రైతు పేరం ఈశ్వర్‌రెడ్డి మీర్జాపురం రోడ్డుపక్కన ఉన్న పొలంలో మినుము పంట సాగు చేస్తున్నారు. గత ఐదు రోజుల కిందట మినుము పంటను పీకి చేనులోనే ఆరబెట్టారు. అనుకోకుండా భారీ వర్షం కురవడంతో చేతికి వచ్చిన మినుము పంట మునిగిపోవడం చేత రైతు విలవిలాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మండలంలో 20 ఎకరాల్లో పొగాకు, కంది, ఆముదం పంటలు నీటిలో మునిగిపోయినట్లు రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రాబోయే రోజుల్లో కూడ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటుంది : అఖీల ప్రియ

**నంద్యాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధిః**
వందరోజులు కాదు, ఐదు సంవత ్సరాలు కాదు రాబోయే రోజుల్లో కూడ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటుందని మీ జీవితాలు బాగుపడతాయి ఇది అందరు గమనించాలని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అన్నారు. బుధవారం రుద్రవరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ వందరోజుల పరిపాలనలో భాగంగా రుద్రవరం పట్టణంలో ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు చేసిన 100 రోజుల పాలన గురించి వివరించి ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం సంక్షోభంలో ఉన్న రూ.3 వేల పెన్షన్‌ను రూ.4 వేలు పెంచడం, ఇచ్చిన మాట ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం వందరోజుల్లో ఏమి చేసిందని వైసీపీ నాయకులు అంటున్నారు. టిడిపి



ప్రభుత్వం వందరోజుల్లో ఏమి చేసిందో మాకు తెలుసు, రాబోయే ఐదు సంత ్సరాలు ఏమిచేయాలో కూడ మాకు తెలుసు, మీరు ఎందు ఓడిపోయారో అని ఆలోచించండి. బురదజల్లె ప్రెస్‌మీట్‌లు పెట్టి పని పాట లేక మాట్లాడొద్దని వైసీపీ నాయకులకు చెప్తున్నా. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామిల ప్రకారం దీపావళికి సంవత ్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వబోతున్నాం ఇచ్చిన హామిని నెరవేర్చబోతున్నామన్నారు. వైసీపీ సర్పంచ్‌లకు, ఎంపీపీలకు ఈరోజు పార్టీ చూడకుండా వారి అకౌంట్‌కి నిధులు మంజూరు చేయడం జరిగింది. దయచేసి పార్టీని పక్కనపెట్టి ప్రజల అభివృద్ధికి కృషిచేయాలని సర్పంచ్‌లకు, ఎంపీపీలకు తెలియజేశారు. మీరందరు శోభానాగిరెడ్డి, భూమా నాగిరెడ్డి ప్రజలల్లో ఉండి ఎంత సేవలు చేశారో మీ అందరికి తెలుసు అంతకంటే ఎక్కువగా మీ అందరితో ఉంటాను ఏఏ సమస్యలు ఉన్నా నాదగ్గరికి తీసుకురండి పార్టీలకతీతంగా ప్రతిఒక్కరికి పనిచేసి పెడతానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. రుద్రవరం మండలంలో పర్యటించినప్పుడు త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని చాల మంది చెప్పారు వారందరికి ప్రతిఒక్క ఇంటికి కొళాయి వేపిస్తానని అలాగే రోడ్లు లేని ఊర్లు చాల ఉన్నాయని ప్రతి ఒక్క ఊరిలో రోడ్లు వేపిస్తానని ఆళ్లగడ్డ తాలూకలో సొంత ఇల్లులేని వారెవరు ఉండకూడదని ఇల్లు లేని ప్రతిఒక్కరికి స్థలం ఇచ్చి అలాగే ఇల్లు కట్టుకోవడానికి రూ.4 లక్షలు ప్రభుత్వం నుండి ఇప్పిస్తామని ఈసందర్భంగా ఆమె హామి ఇచ్చారు.

## సంక్షోభంలోనూ.. సంక్షేమానికి రెక్కలు..!

**- మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు**

**ఆదోని, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం సంక్షోభంలో ఉన్నప్పటికీ సంక్షేమానికి రెక్కలు తొడిగారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రభుత్వ వందరోజుల పాలనలో చేసిన మంచిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ తెదేపా హయాంలో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. పించన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునఃప్రారంభం, ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు తదితర వాటిని అమలు చేసి వందరోజుల్లో అనేక విజయాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగస్వామి, రామస్వామి, రంగన్న, అరెకల్ రామకృష్ణ, బసవరాజు, మాభాష, లోకనాథ్‌రెడ్డి, వీరేష్, సాదాపురం శేఖర్, బాబు నాయుడు, నాగరాజు, సయ్యద్, కృష్ణారెడ్డి, గ్రామస్తులు అన్వర్ భాష, షరీఫ్, రాజేశ్వరి, శాదిక బేగం, శ్రీదేవి, నరసయ్య, కాశమయ్య, రామ్‌రెడ్డి, బీరప్ప, బసవరాజు, నాగరాజు, అయ్యన్న, బసన్న, అశ్వత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్‌లో మహిళా వార్డెన్..వికృత చేష్టలు..!

(మొదటి పేజీ తరువాయి) :

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్‌ను వివరణ కోరగా వార్డెన్ బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తుందన్న ఫిర్యాదు బాలికలు చేసిన మాట వాస్తవేనన్నారు. మహిళలులే కాదా అని ఈ విషయాన్ని తేలికగా తీసుకున్నామని, బాధిత బాలికకు నచ్చజెప్పామన్నారు. బాలిక వార్డెన్ పై వ్రాతపూర్వకమైన ఫిర్యాదు చేయలేదన్నారు. ఈ సంఘటనపై బాలికలతో వ్రాతపూర్వకంగా ఫిర్యాదు తీసుకుని, వార్డెన్‌పై డిఈఓకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. వార్డెన్ విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గత నెల రోజుల క్రితం ఆమె కు జిల్లా అధికారులు షోకాజు నోటీసు జారీ చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తాలూకా కార్యదర్శి హరివర్ధన్ మాట్లాడుతూ హాస్టల్‌లో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఆరోపించారు. బాలికలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలిని డిమాండ్ చేశారు. వార్డెన్‌పై చేస్తున్న విక ృత చేష్టలపై సమగ్రమైన విచారణ చేయాలని హర్షవర్ధన్ కోరారు.

## పుచ్చకాయలమాడలో పొలం పిలుస్తోంది..

పత్తికొండ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని పుచ్చకాయలమాడ గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే మంగళ,బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని గ్రామాల వారిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలపై రైతులకు మరియు ఈ పంటద్వారా రైతులకు పంటల భీమా నష్టపరిహారం,సున్నా వడ్డీ,పంట రుణాలు,కనీసమద్దతు ధర కొనుగోలు వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామరైతులు,పంచాయతీ సెక్రటరీ,ఎంపిటిసి చంద్ర,గ్రామపెద్దలు హేమ,చంద్రబాబు,రైతు సేవ కేంద్రం సిబ్బంది,వ్యవసాయ విస్తరణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను త్వరితగతిన మంజూరు చేయండి

**పాములపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః** గ్రామాల్లో గతంలో గృహనిర్మాణాలు మధ్యలో నిలిచిపోయిన వాటికి పెండింగ్ బిల్లులను త్వరితగతిన మంజూరు చేయాలని మండల ప్రత్యేక అధికారి గోపిరత్న అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడిఓ కార్యాలయం నందు మన ఇల్లు, మన గౌరవం కార్యక్రమంపై ఎంపీడిఓ గోపికృష్ణ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ మార్చిలోగా గృహనిర్మాణాలకు సంబంధించి పెండింగ్ బిల్లులను గృహలబ్దిదారులకు చెలి ంచేవిధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. మన ఇల్లు, మనగౌరవం పథకానికి సంబంధించి అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈసమావేశంలో తహశీల్దార్ సుభద్ర, హౌసింగ్ ఎఈ శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా భగవద్గీత పుస్తకాల పంపిణీ

– రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయురాలు స్వయం ప్రభ స్వంత ఖర్చులతో పుస్తకాల పంపిణీ..

**వెల్దుర్తి,సెప్టెంబర్25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్లుగుండు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుకునే 10వతరగతి విద్యార్థులకు ఆ పాఠశాల రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయురాలు స్వయంప్రభ బుధవారం భగవద్గీత పుస్తకాలను ఉచితంగా అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగవద్గీతలో ఉన్న సారాంశాన్ని విద్యార్థులకు వివరించారు.విద్యార్థి దశలోనే భగవద్ ్గత చదవడంతో జ్ఞానంతో పాటు భక్తిభావం,దైవచింతన,పాపభీతి కలుగుతుందన్నారు.చెడువ్యసనాల బారి నుంచి కాపాడబడతారన్నారు.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయినీ అవార్డు అందుకున్న ఈమె సేవాకార్యక్రమాలు చేస ్తూ,పేదవిద్యార్థులకు,నిరుపేదలకు తమ వంతు సహాయసహకారాలు అందిస్తుండడం అలవాటుగా చేసుకుంది.ఇలాంటి మహోన్నత కార్యక్రమాలను చేస్తున్న రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయురాలు స్వయంప్రభను హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడుతో పాటు విద్యార్థుల తల్లితండ్రులు,గ్రామపెద్దలు అభినందించారు.

## మౌలిక వసతులు కల్పించాలి

– ఎమ్మెల్యేకు విన్నవించిన కాలనీవాసులు, బీడీఎస్ఎఫ్ నాయకులు

**ఆదోనిటౌన్, సెప్టెంబర్25, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని 22వ వార్డు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ అన్నారు. బుధవారం స్థానిక 22వ వార్డు పరిశీలనకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథికి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ మాట్లాడుతూ 22వ వార్డులో సమస్యలువిలయతాండవం చేస్తున్నాయన్ననరు. కాలనీలో సీసీ రోడ్లు లేక వర్షాలు రావడంతో బురదమయంగా మారిందన్నారు. బురదలో చిన్నారులు, వృద్ధులు నడవలేని దీనస్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలనీలో వారానికి ఒకసారి తాగునీరు రావడం ద్వారా నీటి ఎద్దడితో ప్రజలు అల్లాడి పోతున్నారన్నారు. రెండు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేసి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీడీఎస్ఎఫ్ నాయకులు పవన్, సాయి, యోహాన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**పాములపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః**

రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని జనసేన సీనియర్ నాయకులు రాంభూపాల్ అన్నారు. బుధవారం 100 రోజుల పాలనలో భాగంగా మండలంలోని వెలిమిల్ల, లింగాల గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇంటింటికి అతికించారు. ఈసందర్భంగా జనసేన రాము మాట్లాడుతూ 100 రోజుల ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేసిన ప్రభుత్వం తమదే అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రూ.4వేల పెన్షన్, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్ల ప్రారంభం, ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్ రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించిందని పేర్కొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అహర్నిశలు పనిచేసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులు రూ. 6 కోట్లు అందించిన ఘనత తమదే అని వెల్లడించారు. గ్రామ స్వరాజ్యం పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. అంతేకాకుండా గ్రామపంచాయితీల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే జరుగుతుందని తెలిపారు. టీడీపి నాయకులు ఆదినారాయణ, శంకర్‌రెడ్డి, ఏ తిరుమలేష్, స్వాములు, లింగాల సర్పంచ్ మల్లేశ్వర్‌రెడ్డి, శ్రీను, వరుణ్, సురేష్‌లు పాల్గొన్నారు.

## హాస్టల్ భవనం ఏర్పాటు చేయాలి

ఆదోని, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

పట్టణంలో గర్ల్స్ కళాశాల ఆవరణలో హాస్టల్ భవనం ఏర్పాటు చేయాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ అన్నారు. బుధవారం డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గర్ల్స్ కళాశాల నుండి భీమా సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ విద్యార్థులను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు డివిజన్ కార్యదర్శి నవీన్,పట్టణ అధ్యక్షుడు రఘు,వరుణ్‌తేజ్, కిరణ్,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభంలో సంక్షేమ పథకాల అమలు-తెదేపా నాయకులు ఎన్.కాంతారెడ్డి

వెల్దుర్తి, సెప్టెంబర్25, ప్రభాతవార్త

రాష్ట్రంలోని విజయవాడను వరదలు పోటెత్తి ప్రజల జీవనం అస్తవస్త్యంగా సంక్షోభం ఏర్పడినను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమపథకాలను అమలు చేస్తున్నారని ఎస్.బోయినపల్లి తెదేపా నాయకులు యన్.కాంతారెడ్డి అన్నారు.మండలంలోని ఎస్.బోయనపల్లి గ్రామంలో బుధవారం కాంతారెడ్డి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.100 రోజుల కూటమి పాలనకు సంబంధించి కరపత్రాలు,ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలకు అందించారు.ఈ సందర్భంగా నర్సి ంగ్ కాంతారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఫించన ్లను పెంచి 1వతేదిన ప్రభుత్వ ఉద్యోగుల చేత లబ్దిదారులకు ఇంటింటికి అందించడం జరుగుతుందన్నారు.విజయవాడ వరద బాధితులకు ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.అదేవిధంగా గుంటుపల్లిలో ఈదుల వెంకటరాముడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార ్యకర్తలు,రత్నాపల్లిలో క్రిష్ణారెడ్డి,ఆనంద్‌లు కార్యకర్తలు,సచివాలయం ఉద్యోగులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఇది మంచి ప్రభుత ్వం కార్యక్రమం చేపట్టారు.

## ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ జయంతి వేడుకలు

పత్తికొండ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

భారతీయ జనసంఘ్ ఏకాత్మతా మానవతా వాదం సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతిని బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బిజెపి జిల్లా కళాకారుల అధ్యక్షుడు ఎస్ రామ్మోహన్ ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సి లింగ్ సభ్యుడు దండి మల్లికార్జున,చంద్రన్నలు మాట్లాడుతూ పండిట్ దీన్‌దయాళ్ 1916 సెప్టెంబరు 25న ఉత్తరప్రదేశ్‌లోని మధుర గ్రామంలో జన్మించారన్నారు. 1952లో భారతీయ జనసంఘ్ పార్టీ ద్వారా ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. స్వతంత్ర్య సమరయోధులు,మరి ఎమర్జెన్సీ నందు, కాంగ్రెస్ వారిని ఎదిరించి ఎన్నో కార్యక్రమాలు చేశారన్నారు. గోరంట్ల,మండల అధ్యక్షుడు శంకరయ్య ఆచారి,సిసి రంగన్న పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమతంగా ఉండాలి

**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః** సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్‌యాదవ్ అన్నారు. మండలంలో జ్యోతిహైస్కూల్ నందు విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థ ులు సైబర్ నేరాలపట్ల అ ప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్‌లో మాట్లాడరాదన్నారు. ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న అన్‌లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు తల్లిదండ్రులు,బంధువులు, ఉపాధ్యాయులు వివరించాలన్నారు. మన ప్రమేయం లేకుండా సెల్‌కు మొబైల్‌ఫోన్‌కువచే ్చ ఓటిపిని షేర్‌చేయడం, ఫోన్‌లోకి అనుమానిత లిక్కులను క్లిక్ చేయరాదన్నారు. సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతే 1903కు కాల్ చేయాలన్నారు. ప్రతిఒక్కరు ఇంటర్‌నెట్, స్మాట్‌ఫోన్ వాడుతున్న నేపథ ్యంలో రక రకాల మోసాలకు పాల ్పడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లో అల్లర్లుజరిగినా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని లేదా 100కు డయల్ చేయాలన్నాఉ. గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భరద్వాజ శర్మ, టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**బనగానపల్లె, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** మండలంలోని పసుపల, పాతపాడు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, అనుబంధశాఖల అధికారులు మరియు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ సహాయ సంచాలకులు బి.రాజశేఖర్ హాజరయ్యారు. అలాగే కేంద్రం బృందం ఆహార భద్రత పథకంలో భాగంగా కంది పంటను క్షేత్రప్రదర్శన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసుపల గ్రామ పంచాయతీలో ఎంపికకాబడిన క్షేత్ర సమూహాల కంది పంటకు సంబంధించి లబ్దిదారులతో కేంద్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయబడుతున్న జీవ మరియు సంబంధిత మందులు ఏ మేరకు రైతులకు చేరుతున్నాయన్న విషయాన్ని విచారణ చేయడం జరిగిందన్నారు. అలాగే పథకంలో ఉన్నటువంటి ఏమైనా మార్పులు చేర్పుల గురించి రైతులతో ముఖాముఖి చర్చించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదల చేయబడిన ఎన్‌పీఎస్ఎస్ యాప్‌ను రైతులకు వాడే విధానం రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎన్‌పీఎస్ఎస్ యాప్ వల్ల రైతులు ఎటువంటి సాంకేతిక అవగాహన లేకపోయిన పంటల యొక్క చీడపీడలను గుర్తించి వాటికి సంబంధించిన పరిష్కారాలను కనుక్కోవడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని మండలంలోని అందరి రైతులకు తెలియజేయాలని కేంద్ర బృందం కోరడం జరిగిందన్నారు. అలాగే రైతులు భూసార పరీక్షలు చేయించుకోని పంటల దిగుబడిని పెంచుకోవాలని వారు సూచింఆచరు. అదే విధంగా కృషి విజ్ఞ ్నన కేంద్రం శాస్త్రవేత్త బాలరాజు మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న పంటల యొక్క యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగిందన్నారు. వ్యవసాయశాఖ మరియు అనుబంధశాఖ అధికారులు, కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బాలరాజు, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డి మరియు ఉద్యానవన అధికారి రఘువరన్, వ్యవసాయశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, పాతపాడు గ్రామ సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, పసుపల గ్రామ సర్పంచ్ మోహన్‌బాబు, గ్రామ పెద్దలు, రైతుసోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పై పప్పు శనగ విత్తనాలు అందజేయాలి

– ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్న

**ఆలూరు రూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీతో పప్పుశనగ విత్తనాలు అందజేయాలని ఏపీ రైతు సంఘం మండల కార ్యదర్శి ఈరన్న బుధవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈరన్న మాట్లాడుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు సకాలంలో సబ్సి డీ విత్తనాలు పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ఇస్తానన్న రూ.20వేలు వెంటనే ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఖరీఫ్ 2023 పంట నష్టపరిహారం అందించాలని, కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, మోటర్లకు మీటర్లు పెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. వీటన్నింటి పై తహసీల్దార్ గోవింద్ సింగ్‌కు సీఐటీయు నాయకులు కె.పి.నారాయణస్వామి, షాకీర్, కృష్ణలు వినతిపత్రం అందించారు.

## వేదవతి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి

– సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

**ఆలూరు రూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** ఆలూరు మండలం పెద్దహోతూరు గ్రామం సీపీఐ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలతో నష్టపోయిన కంది, పత్తి, కొర్ర పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలన్నారు. రబీ సీజన్ ప్రారంభంలో సబ్సిడీ పై రైతులకు ప్రభుత్వం ఇవ్వాలని అదే విధంగా వేదవతి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని మరియు ఆస్పరి నుండి ఆలూరు వరకు రోడ్డు చాలా అధ్వాన్నస్థితిలో ఉందని తక్షణమే ఆ రోడ్డు వేయుటకు అధికారులు చొరవ చూపాలన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెద్దహోతూరులో సీపీఐ నూతన శాఖను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార ్యదర్శిగా రాముడు, సహాయ కార్యదర్శిగా వన్నూరు వలిలతోపాటు 21 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, మండల సమితి సభ్యులు సిద్ద లింగా, షాషావలి, సుభాన్‌లు పాల్గొన్నారు.

## దేవిశరన్నవరాత్రి ఆహ్వానపత్రికల ఆవిష్కరణ

– పోలీస్ అధికారులను ఆహ్వానించి ఆర్యవైశ్య ప్రముఖులు

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో గల అమ్మవారిశాలలో ఆర్యవైశ్య ప్రముఖులు దసరా పండుగ సమీపిస్తున్న వేళ దేవిశరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వానపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ ్య ప్రముఖులు గాధంశెట్టి వేణుగోపాల్, శ్రీరామ సుబ్రహ్మణ్యం, జక్కా నాగరాజు, భరతుడు, గుండా రవికుమార్, కాసుల జంగంశెట్టి తదితరులతో కలిసి పోలీస్ అధికారులకు ఆహ్వానపత్రికను అందజేసి దేవిశరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ మేరకు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవిని తొమ్మిది రోజులు వివిధ అలంకరణలో భక్తులకు దర్శమినస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, బనగానపల్లె ఎస్ఐ దుగ్గిరెడ్డి, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సిబెళగల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడివో ఏ.సి.రాముడు బుధవారం సూచించారు. కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో అదే విధంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అదే విధంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా క్యూఆర్ కోడ్ నమోదు చేసుకునే విషయంలో మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ఎంపిడివో తెలిపారు. అలాగే మండలంలోని మారందొడ్డి గ్రామంలో కొత్తగా నిర్మించిన ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రమును ఎంపిడివో, గ్రామ సర్పంచ్‌లు ప్రారంభించారు. విస్తరణ అధికారి సందీప్, ఉపాధి హామీ పథకం ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్ హరిత తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన అట్టర్ ప్లాప్

– ఆలూరు మండల వైసీపీ కో కన్వీనర్ వీరేష్

**ఆలూరు రూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన అట్టర్ ప్లాప్ అయిందని ఆలూరు మండల వైసీపీ కో కన్వీనర్ వీరేష్ అన్నారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ వంద రోజుల పాలనలో రాష్ట్రంలో హత్యలు, ఆత్మహత్యలు, దాడులు, మహిళల పై అత్యాచారాలు అధికమయ్యాయన్నారు. అధికారం కోసం ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. ఇప్పటి వరకు పింఛన్ మినహా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. పాఠశాలలు తెరిచి మూడు నెలలు దాటినా తల్లికి వందనం పథకం ప్రారంభించలేదన్నారు. అలాగే రైతులకు ఖరీఫ్ పంటల సాగుకు పెట్టుబడి సాయం చేయలేదన్నారు. ఉచిత ఇసుక హామీ ఎక్కడ కూడా అమలు కావడంలేదన్నారు. ప్రస్తుతం ట్రాక్టర్ ఇసుక రూ.10వేలు, లారీకి రూ.20వేలకు పైగా పలుకుతుందన్నారు. ఇసుక అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు పనులులేక అల్లాడుతున్నారన్నారు. జగనన్న పాలనలో ఇసుక ట్రాక్టర్ రూ.6వేలకే దొరికేదన్నారు. రెండోసారి జగన్ సీఎం అయి ఉంటే అర్హులకు ఈపాటికే అమ్మ ఒడి, రైతుభరోసా, ఫీజు రీఎంబర్స్‌మెంట్ తదితర పథకాలను లబ్దిదారులకు అందేవన్నారు. ఎన్నికల్లో బాబు మాయమాటలు చెప్పి సూపర్‌సిక్స్ హామీలు నమ్మి ప్రజలు ఓట్లు వేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు బడ్జెట్‌లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పారని హామీలు చూస్తుంటే భయమేస్తుందని చెబుతున్నారని ఈ విషయాలు చంద్రబాబుకు తెలియవా అని ఆయన ప్రశ్నించారు.

## బదిలీ అయిన తహసీల్దార్‌కు సన్మానం

**గడివేముల, సెప్టెంబర్25, ప్రభాతవార్త;** సాధారణ బదిలీల్లో భాగంగా గడివేముల తహసీల్దార్ విద్యాసాగర్ ఓర్వకల్ మండలానికి బదిలీ అయ్యారు. ఇందులో భాగంగా బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బదిలీ అయిన తహసీల్దార్‌కు రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎసడీటీ భూర్గన్న కూడా వెలుగోడు మండలానికి బదిలీ అయ్యారు. ఆయనను కూడా సన్మానించారు. తహసీల్దార్‌గా విద్యాసాగర్ దాదాపు రెండు నెలలు ఇక్కడ విధులు నిర్వహించారు. అలాగే భూర్గన్న 2 సంవత్సరాల పాటు విధులు నిర్వహించారు. వారి సేవలను మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా బదిలీ అయిన వారు మాట్లాడుతూ ప్రతి అధికారికి బదిలీ సార్వసాధారణమన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినప్పుడు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ గురునాథం, ఆర్ఐ ఎల్ల సుబ్బయ్య, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి అభియాన్‌తో అభివృద్ధి చేద్దాం

: ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సురేష్‌కుమార్

**ఆత్మకూరు,సెప్టెంబర్25,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి అభియాన్‌తో జిల్లాలోని 42 చెంచు గూడెలలో మౌళిక సదుపాయాలతో పాటు అభివృద్ధి పనులు చేపట్టే విదంగా అధికార యంత్రాంగం పనిచేయాలని శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సురేష్ కుమార్ తెలిపారు. బుదవారం పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపల్ కమీషనర్, ఎంపిడిఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సురేష్‌కుమార్ మాట్లాడుతూ గిరిజన చెంచు గూడెలలో ప్రధానమంత్రి జనజాతి అదివాసి అభియాన్ కార్యక్రమం క్రింద ప్రతి కుటుంబానికి పక్క గృహాలు విద్యా, వైద్యంపై దృష్టి సారించే విదంగా అధికారులు ముందుకు వెళ్లాలని సూచించారు. గిరిజనులకు పౌష్టికాహారం అందించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని వివరించారు. 14మండలాల పరిధిలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్‌లు ప్రత్యేక చొరవ తీసుకోని గిరిజన చెంచు గూడెలను సందర్శించే విదంగా పారదర్శకంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రతి గూడెంకు సంబందించిన చెంచు గిరిజనుల వివరాల జాబితా డేట మండల అభివృద్ధి అధికారి దగ్గర ఉండాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించ బోతున్నందుకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అధికార యంత్రాంగం చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం పాటుపడే విదంగా ముందుకు వెళ్లి చెంచు గిరిజన గూడెలలో ఉన్న సమస్యలను తెలుసుకోని పరిష్కార మార్గం చూపే విదంగా ముందుకు వెళ్లాలని అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో శ్రీశైలం దనుంజయ్యరెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ కేజి.నాయక్, ఆత్మకూరు ఎంపిడిఓ మోహన్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ఏఈ పక్కిరయ్య, పంచాయతీ కార్యదర్శి బాలునాయక్, పలు మండలాల ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శిలు, ఐసిడిఎస్ సూపర్ వైజరులు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పీకలబెట్ట గ్రామానికి రైల్వే గేటును ఏర్పాటు చేయండి

పెద్దకడుబూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

మండల పరిధిలో పీకలబెట్ట గ్రామానికి రైల్వే గేటు లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని రైల్వే గేటును ఏర్పాటు చేయాలని గ్రామ టిడిపి నాయకులు తోవి ఈరన్న,పెద్ద హనుమంతు,శ్రీనివాసులు,నాగరాజు,భీమేష్ తదితరులు ఎంపి బస్తిపాటి నాగరాజుకు వినతిపత్రం అందచేశారు. తమ గ్రామానికి త్వరగా రైల్వే గేటు మంజూరు అయ్యేలా రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. రైల్వే గేటు లేకపోవడం వల్ల విద్యార్థులు,కూలీలు గేటు దాటేటప్పుడు ఎంతోమంది చనిపోయారని వారు గుర్తు చేశారు. స్పందించిన ఎంపి నాగరాజు రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి రైల్వే గేటు ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలి

**హోళగుంద, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ రాజపంపాన గౌడ్, టీడీపీ సీనియర్ నాయకుడు మురళీ, కాడ సిద్దప్ప, దురుగప్పలు అన్నారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలానికి 17 పంచాయతీలు ఉన్నయన్నారు. చుట్టుపక్కల గ్రామాల వారు హోళగుందకు తరుచు ఆఫీస్‌లు, సంతమార్కెట్‌కు, ఎరువుల కోసం రైతులు వస్తుంటారన్నారు. అయితే హోళగుందలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వారన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదు

– వైసీపీ మండల కన్వీనర్ షఫివుల్లా

**హోళగుంద, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని ఈ విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఏమైనా ఆధారాలు ఉంటే అరెస్ట్ చేయవచ్చుని సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయలేక కాలయాపన చేస్తూ లడ్డూ విషయాన్ని తెర పైకి తెచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు ఈ విధంగా మాట్లాడడం హిందువుల మనోభావాలు దెబ్బతియడమేనని తిరుపతి లడ్డూలో ఎటువంటి కల్తీలేదని మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రమాణం చేశారన్నారు. చంద్రబాబు నాయుడికి దమ్ముంటే కుటుంబ సభ్యులతో కలిసి మీరు కూడా ప్రమాణం చేయాలని ఎవరైనా అన్యాయం చేస్తే సాక్షాత్తూ వెంకటేశ్వరస్వామే శిక్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.గిరి, జిల్లా పరిషత్ హైస్కూల్ మాజీ చైర్మన్ జొండె సిద్దయ్య, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన...

– 1168 మందికి పైగా రోగులకు వైద్య చికిత్సలు

**ఆదోనిలీగల్, సెప్టెంబర్25, ప్రభావతార్త;** ఆదోని ట్టణంలోని వాసవీ కళ్యాణ మండపంలో బుధవారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా), వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (వామ్), దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో చేపట్టిన వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈజీ పాండురంగయ్యశెట్టి, రాచోటి సుధాకర్‌తో పాటు 16 మంది వైద్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో దాదాపు 1186 మంది రోగులు మాజరవగా, 18 వైద్య విభాగాల్లో ఉచిత సంప్రదింపులు, మందులు, వైద్య సేవలు పొందారని ఆదోని పట్టణ అవోపా మరియువామ్ అధ్యక్షులు వంకదారిశ్రీనాథ్‌గుప్తా తెలిపారు. దాదాపు 83 మంది ఉచిత కంటి ఆపరేషన్లకై (ఆరోగ్యశ్రీ) నంద్యాల శాంతిరామ్ ఆస్పత్రికి వెళ్లారన్నారు. ఉచిత కంటి పరీక్షల ఆపరేషన్ శిబిరం, అర్హులైన వారికి డాక్టర్ సలహా మేరకు ఉచిత కంటి ఆపరేషన్లను, రానుపోనూ ఉచిత రవాణా సౌకర్యం లభిస్తుందన్నారు. ఈ శిబిరంలో ఎన్నో రకాల చర్మము, జుట్టు సమస్యలు, స్త్రీ సంబంధిత సమస్యలు, థైరాయిడ్, గర్భాశయ సమస్యలు, ఫిషర్, ఫైల్స్, ఫిస్టులా, మలబద్ధకం, వెన్నెముక సమస్యలు, ఆర్థరైటీస్, రుమటాయిడ్ తదితర సమస్యలకు నిపుణులైన వైద్యులు ఆయుర్వేదం ద్వారా పరిష్కారం చూపారన్నారు. మొట్టమొదటిసారిగా కనివినీ ఎరుగని రీతిలో 15 మంది డాక్టర్లు, 35 మంది వైద్య సహాయకులతో రెండు మెడికల్ కాలేజీలు, మూడు పెద్ద ఆస్పత్రుల అనుసంధానంతో చేపట్టడం జరిగిందన్నారు. రోగుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవోపా, వామ్ అధ్యక్ష కార్యదర్శులు డైమండ్ రఘు, కోశాధికారి యాదగిరి వెంకటేశ్వర్లు, వెంకటేష్‌బాబు, ప్రతాప్, ఈరన్నశెట్టి , విజయ్‌కుమార్, టీటీఈ రవి, రత్నయ్య, రాజేష్, కిరణ్, రామకృష్ణ, కాలేపల్లి విశ్వనాథ్, మాకం శ్రీధర్, అవోపా మరియు మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతాశ్రీ, సంగీత, హిమబిందు, వంకదారి గీత, శ్రీదేవి, అనిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే విద్యార్థిని,విద్యార్థులు సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలి

**ఆదోని,సెప్టెంబరు 25,ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుండే విద్యార్థిని,విద్యార్థులు సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని మిల్టన్ గ్రామర్ హైస్కూల్ నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని కావున విద్యార్థులు గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలన్నారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులకు నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు విరుపాక్షి స్వామి చేస్తున్న సేవలను ప్రముఖులు కొనియాడారు. అనంతరం ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ కొమ్మెలి మూర్తి అనేకమంది ప్రముఖ గొంతులను అనుకరిస్తూ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రముఖ సంఘ సంస్కర్త మల్లికార్జున గొప్ప విషయాలను విద్యార్థులు శ్రద్ధగా విన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాయం బృందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపికైన మధు

**అవుకు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః** అంతర్జాతీయ టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలకు అవుకు మండలానికి చెందిన రేషన్ డీలర్ సాంబశివుడు మరియు గంగాదేవి దంపతుల కుమారుడు మధు ఎంపికయ్యారు. తమిళనాడులోని రామనాదపురంలో ఫిబ్రవరి 2న జరిగిన జాతీయస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలలో మధు ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ టెన్నిస్‌బాల్ క్రికెట్ జనరల్ సెక్రెటరీ ఆర్‌డి ప్రసాద్ మరియు జిల్లా కార్యదర్శి రామాంజనేయులు తెలిపిన వివరాల మేరకు మధు రాష్ట్రస్థాయి నుండి నేషనల్ పోటీలకు ఎంపికకావడంతో అతన్ని బుధవారం సన్మానించి అభినందించారు. ఫాం డి పూరి ్తచేసిన తరువాత ఆయన ప్రస్తుతం డోన్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డ్యూటీ డాక్టరుగా పనిచేస్తున్నారు. ఈఏడాది డిసెంబరు 30 నుంచి జనవరి 1వ తేది నేపాల్‌లో జరిగే టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలలో భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

## ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బనగానపల్లె, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కౌలస్య దేవి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ 2024 క్యాంపెయిన్‌లో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్‌ను కళాశాల క్యాంపస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలస్యదేవి మాట్లాడుతూ కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. దీని వల్ల విద్యార్థుల్లో సేవ భావం పెంపొందించేలా భారతదేశాన్ని శుభ్రంగా ఉంచుదామన్నారు. స్వచ్ఛత ఔనత్యాన్ని చాటిచెప్పే విధంగా దేశభక్తిని కలిగింపజేసే విధంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు

మిడుతూరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త;



టీడీపీ పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని టీడీపీ నాయకుఉ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పీరుసామెబ్‌పేట గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాక ప్రజలకు మెచ్చిన పనులు చేస్తూ మంచి ప్రభుత్వం అనిపించుకుంటుందన్నారు. రాష్ట్ర బడ్జెట్ ఆశజనకంగా లేకున్నా వరద బాధితులను ఆదుకుని వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సీఎం చంద్రబాబునాయుడు నిధులు పంపిణీ చేశాడన్నారు. అదేవిధంగా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా సీఎం ప్రాధాన్యత ఇస్తున్నాడని, ఇది ప్రతిఒక్కరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సోమసుందరరెడ్డి, ఎడమ కంటి రామేశ్వరరెడ్డి, పారిశ్రామికవేతత జయరాముడు, మర్రికుంట మహేశ్వర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, దేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శివశంకర్, మధు, రామాంజనేయులు, గోపాల్, వెంకటరమణ, మల్లికార్జున, మోహన్, చిన్న, రాజు, దండుగుల రాజు, పరశురామ్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలి

మిడుతూరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త;

అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20 వేలు త్వరగా రైతులకు అందించాలని ఏపీ రైతు సంఘం నాయకులు రామకృష్ణ, మద్దిలేటి అన్నారు. ఈ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫ రద్దు చేయాలన్నారు. వ్యవసాయ మోటార్లకు 10 గంటల ఉచిత కరెంట్ ఇవ్వాలని, జీవో నం. 22ను రద్దు చేయాలన్నారు. జకలనూరు చెరువుకు హంద్రీనీవా నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు ఇవ్వాలని, అలాగే నారపల్లెచెరువుకు, కాకిలేటికి నీరు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా అలగనూరు రిజర్వాయర్‌కు తెగిపోయిన కట్టకు మరమ్మతులు చేయించాలని, తలముడిపి ఎస్ఆర్‌బీసీ పైన బ్రిడ్జిలు నిర్మించాలన్నారు. 2023లో ఖరీఫ్ సీజన్‌లో శనగ విత్తనాలు రైతులకు ఈనెల ఆఖరిలోగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం కార్యదర్శి వి.రామకృష్ణ ుఉ, రమణయ్య, బి.మద్దిలేటి, కె.పెద్దరాముడు, శ్రీనివాసులు, షేక్షావలి, సుబ్బన్న, స్వామి, సుబ్బరాయుడు, శేషన్న, హరినాయుడు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతునగర్‌లో వర్మీకంపోస్టు అక్రమణకు.. రంగం సిద్ధం

- మున్సిపాలిటిలోని ప్రభుత్వ స్థలాలపై కన్నేస్తున్న భూమాఫియా
- మున్సిపల్ స్థలాల వివరాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలుసా..?
- రైతునగర్‌లో నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అనుమతులున్నాయా?
- ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్న చోద్యం చుస్తున అధికారులు



**నంద్యాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల జిల్లా రైతునగర్‌లో మున్సిపాలిటికి చెందిన వర్మీకంపోస్టు స్థలాన్ని అక్రమించుకునేందుకు కొందరు భూ కబ్జాదారుల కన్నుపడినట్లు తెలుసో ్తంది. ప్రస్తుతం వర్మీకంపోస్టులో ఉన్న షెడ్లు మున్సిపల్ అధికారులు నిర్మించారా భూ కబ్జాదారులు నిర్మాంచారో అర్థం కాని పరిస్థితి. అధికారులు ఏమి జరిగినా సమాధానం ఇవ్వరు. అంతా గోప్యం...గోప్యం... నంద్యాల మున్సిపాలిటికి కోట్ల రూపాయల విలువచేసే స్థలాలు ఉన్నా టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద సమాచారం లేన్నట్లు తెలుసో్తంది. గతంలో స్టేట్‌బ్యాంకు కాలనీలో ఒక స్థల వివాదం జరిగిన విషయం తెలిసిందే. ఏకంగా 2 ఎకరాలపైన రిజిష్టర్‌లు చేసుకున్నారని అప్పట్లో కెవిన్‌కె న్యూస్ అధారాలతో సహా బయటపెట్టింది. ఈస్థలంపై కౌన్సిల్‌లో పెద్ద దూమారం జరిగినా నేటికి ఆ స్థలం మున్సిపాలిటిదా, ప్రైవేట్ వ్యక్తులదా ఇంతవరకు తేల్చలేకపోతున్నారు. ఈస్థలంలో కొందరు అధికారులకు భారీగా చేతులు మారినట్లు తెలుసో ్తంది. ఈనేపధ్యంలోనే రైతునగర్‌లో వర్మీకంపోస్టు సంబంధించిన స్థలంను కొందరు ఇప్పటికే అక్రమించినట్లు తెలుసో ్తంది. విశేషం ఏమంటే సచివాలయంలో సమీపంలో వున్న స్థలం అక్రమణలు జరుగుతున్నా పట్టించుకోకపోవడం విశేషం. మరోవైపు రైతునగర్‌లో మున్సిపాలిటిలోకి కలిసిన విషయం తెలిసిందే రైతునగర్ అభివృద్ధి చెందుతుంది కానీ నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయో లేదో ఆ దేవుడికి, టౌన్ ప్లానింగ్ అధికారులకే తెలియాల్సి ఉంది. ఎనో ్నభవనాలు, కాలనీలు, వెంచర్‌లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎన్నింటికి అనుమతులు ఇచ్చారో అంతా గోప ్యం. రైతునగర్‌లో ఒకనానుడి ఉంది. స్థలాలు కొని ఇల్లు కట్టుకున్నా అనుమతులు అవసరం ఉండదంటా? ఇల్లుకట్టుకున్నా ఇంటి పన్నులు వసూలు చేయరని ప్రచారం కొనసాగుతుంది. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా వర్మీకంపోస్ట్ అక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# రాష్ట్రంలో వైసిపి.. గల్లంతు..!



**- కర్నూలు జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా**

**- టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : ఎంపి**

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త** ఒకప్పుడు టిడిపిని 23సీట్లు అని ఎగతాళి చేసిన వైసిపిని రాష్ట్రంలో గత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేనలు కలిసి గల్లంతు చేస్తూ పాతాళానికి తొక్కామని ఇక ఆ పార్టీ పైకి లేస్తుందో లేదో తెలియని పరిస్థితి అని, టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే చంద్రబాబునాయుడు ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారని వచ్చేరోజుల్లో చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇష్టాను సారంగా పరిపాలించడం వల్లే ఆ పార్టీ కేవలం 11సీట్లకే పరిమితమై పాతాళానికి వెళ్లిపోయిందని ఎద్దేవ చేశారు. అలాగే కర్నూలు జిల్లాను అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు సిఎం చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ అత్యధిక స్థానాలు గెలిపించాలన్నారు. రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా అభివృద్ధిలో వెనుకబడి ఉందని అందులో మనమందరం జిల్లా అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ జనార్థన్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, పార్టీ ఎంపి శశిరేఖ, మండల కన్వినర్ బసలదొడ్డి ఈరన్న, టిడిపి సీనియర్ నాయకులు ఏసేపు, మల్లికార్జున, హనుమంతరెడ్డి, విజయ్‌కుమార్, అంజి, మునెప్ప, జనసేన, బిజెపి నాయకులు, లక్ష్మన్న, విష్ణు, పురుషోత్తం గౌడ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సబ్ కలెక్టర్



**ఆదోని, సెప్టెంబరు 25, ప్రభాతవార్త** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ మరియు ఒక పోలింగ్ కేంద్రంలో 1500 ఓటర్ల కంటే అధికంగా ఉన్న వారిని మరో పోలింగ్ కేంద్రాలకు మార్పుపై రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధుల నాయకులతో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ శివరాముడు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రామేశ్వర్‌గౌడ్, డిఎల్‌పిఓ కార్యాలయపు పరిపాలనాధి కారి వీరభద్రప్ప, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వంతోనే ప్రజాసంక్షేమ పాలన



**దేవనకొండ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త** ప్రజా సంక్షేమ పాలన టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని మండల కేంద్రమైన దేవనకొండ గ్రామ సచివాలయ ఆవరణలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు మండలంలోని వరి ముక్కల నాగేశ్వరరావు అనే రైతు పొలంలో మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు ఆద్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం 100రోజుల పరిపాలన గురించి గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టినప్పటికీ రాష్ట్రంలో ఇటీవల వరదలతో అతలాకుతలమైన విజయవాడ, గుంటూరు, నిరాశ్రయులైన ప్రజలకు వరద సాయం అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఫించన్లను రూ.4వేలకు, వికలాంగుల పింఛన్లు రూ.6వేలకు పెంచడం, అన్నాకా ్యంటీన్లు ఏర్పాటు చేయడం, నిరుద్యోగులకు మెగా డిఎస్‌సి ప్రకటించడం తదితర మంచి పనులు చేయడం జరిగిందని ప్రజలకు వివరించారు. చంద్రబాబుకు వయస్సు రీత్య ఆరోగ్యం సహకరించక పోయినప్పటికీ స్వయంగా విజయవాడకు వెళ్లి ప్రతి ఇంటికి నిత్యవసర సరుకులు అందించడం జరిగిందని తెలిపారు. పి కోటకొండ, వెలమకూరు, ఎంకె కొట్టాల, బి సెంటర్ గ్రామాల్లో అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాల బాధితులకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆలూరు ఇంచార్ ్జ తెర్నేకల్ వెంకప్ప, బిజెపి ఇంచార్ ్జ వెంకటరాముడు, మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, తహశీల్దార్ లోకేశ్వరరావు, ఎంపిడిఓ గౌరీదేవి, ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణ, టిడిపి నాయకులు బడిగింజల రంగన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, ఈదుల దేవరబండ సుభాన్, మలకన్న, మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, వెంకటస్వామి గౌడ్, నీలకంఠ గౌడ్, మల్లికార్జున గౌడ్, రాజా సాహెబ్, మాల బండ్డయ్య, తెర్నేకల్ చిన్నరాముడు, నాగేష్, చిట్యాల రామాంజనేయులు, నాయకులు ఉచ్చీరప్ప, జగదీష్, రవి, రాజు, మండల స్థాయి అధికారులు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంగిన పెద్ద చెరువు కట్ట



**అవుకు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః** అవుకు మండల పరిధిలోని పెద్ద చెరువు కట్ట బుధవారం కుంగింది. చెరువులో దాదాపు 1.4 టిఎంసిల నీరు నిల్వ ఉండడంతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న టిడిపి నాయకులు చల్లా విజయభాస్కర్‌రెడ్డి, కాట్రెడ్డి మల్లిఖార్జునరెడ్డి కట్టను పరిశీలించి ఉన్నతాధికారులతో మాట్లాడారు. ప్రస్తుతం రిజర్వాయర్‌కు 10 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో ఉందని అదేవిధంగా 11 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉందని అధికారులు తెలిపారు.

## ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నా

**: ఎమ్మెల్యే పార్థసారథి**



**ఆదోని, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి ప్రజా సమస్యలు తెలుసుకున్నానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. బుధవారం పట్టణంలోని విజయభాస్కర్‌రెడ్డి కాలనీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూఊ కాలనీలో ఎక్కడ తిరిగినా సమస్యలు పుట్టగొడుగుల్లా వస్తున్నాయని అన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వానికి ఐదేళ్ల ప్రజలు అవకాశం ఇచ్చారని ఈ ఐదేళ్లలో ప్రజలకు ఆదోని అభివృద్ధి చేసి చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కృష్ణ, అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, అధికారులు పాల్గొన్నారు.

## వైద్య విద్య నిరంతర పరిశోధనలతో కూడినది



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః** వైద్య విద్య నిరంతర పరిశోధనలతో కూడినదని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ ప్రిన్సిపాల్ డా.కె చిట్టినరసమ్మ అన్నారు. బుధవారం కర్నూలు మెడికల్ కళాశాలలోని మెడికల్ ఎడ్యుకేషన్‌యూనిట్‌లో ఎన్‌ఎంసి గైడ్‌లైన్స్ మేరకు యంఈ యు కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ డా.సింధియా సుభప్రద ఆధ్వర్యంలో మూడు రోజులు బి.సి.యం.ఇ కోర్సు ముగింపు కార్యక్రమానికి విచే ్చసిన సందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైద్య విద ్య బోధకులు నూతన అవిష్కరణలు తెలుసుకుంటూ ఉండాలన్నారు. ఈశిక్షణా కార్యక్రమంలో యన్‌ఎంసి నోడల్ సెంటర్ అయిన భాస్కర మెడికల్ కళాశాల అబ్జర్వర్ శాంతిరాం మెడికల్ కళాశాల అర్థోపెడిక్ ప్రొఫెసర్ డా.పసుమర్ధి సుజిత్ దేవప్రసాద్ హాజరుకావడం జరిగింది. ఈకార్యక్రమానికి అసుపత్రి సూపరింటెండెంట్ డా.సి. ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.విజయానంద్‌బాబు, మరియు యంఈయు సభ్యులు డా.విశాల, డా.అరుణ, డా.కుముద, డా.భానుప్రకాష్, 30 మంది వైద్యులు ఈశిక్షణ కొరకు హాజరుకావడం జరిగింది.

## రసాయను వద్దు సేంద్రియమే ముద్దు

**-సేంద్రీయ ఎరువులు వాడి అదిక దిగుబడి పొందండి**



**నంద్యాల, సెప్టెంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి** రసాయన ఎరువులు అదిక మోతాదులో వాడటము వల్ల పొలాల్లో పంటలకు రక్షగా నిలిచే జీవనాడు పని చేయక దిగుబడులు పూర్తిగా పడి పోతున్నాయని అందుకే రసాయనము వద్దు సేంద్రీయమే ముద్ద అని అర్‌ఎఆర్‌యస్ శా ాస్త్ర వేత్త రవికుమారు చెప్పారు బుదవారము నంద్యాల మండలంలోని పులిమద్ది, భీమవరము గ్రామంలో పొలంల పిలుస్తోంది కార్యక్రమంలో మండ ఎఓ ప్రసాదరావు నేతృత్వంలో నిర్వహించారు. ఇందులో శాస్త్ర వేత్త రవికుమారు పాల్గొన్నారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ వ్యవసాయం , అనుబంద శాఖల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న పథకాలు గురించి అవగామణ కల్పిస్తూ శాస్త్రవేత్తల పరిశోదనల పలితాలను రైతులకు చేరవేసి పెట్టుబడి తగ్గించి అదిక దిగుబడులు పొందేలా ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సాగుతుందని చెప్పారు. అలాగే క్షేత్ర ప్రదర్శనలో బాగంగా మండల వ్యవసాయ అదికారి ఇ ప్రసాదరావు స్థానిక ప్రా ంతీయ వ్యవసాయ పరిశోదన స్థానము శాస్త్రవేత్త రైతులతో కలిసి వరి మిరప మొక్కజొన్న పొగాకు క్షేత్రాలసందర్శించి వరి పంట ప్రస్తుతము పొట్ట దశలో ఉన్నందున ఎకరానికి 20కెజిల పోటాస్ వేసుకోవాలని తెలిపారు. దీని వల్ల మొక్కలకు రోగనిరోదక శక్తి పెరిగడమే కాక గింజ బరువు పెరుగుతుందని అలాగే వరిలో బ్యాక్టీరియా ఉండు తెగులు నివారించడానికి నత్రజని ఎరువులు ఎక్కువగా వాడకూడదని అంతే కాకుండా పొలంలోని నీటిని తీసి వేసి పొలాన్ని అరబెట్టాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అదికారి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అదిక దిగుబడులు పొందడానాకి సేంద్రీయ ఎరువులు ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటించాలని కోరారు. సైనోరా క్రాప్ సైన్సు పీనియర్ రీజనల్‌మేనేరు యస్.అశోక్‌రాజ్ వర్దన మాట్లాడుతూ సైనొర కంపెనీ గత 30ఏళ్లుగ రైతులకు సేవలు అందిస్తు అనేక కరాల పంటల్లో 11రకాల జీవ ఎరువులను మరియు సూక్ష్మ పోషకాలను రైతులకు అందుబాటులోకి తేవడము జరిగిందని తెలిపారు.

## వైసీపీ మైనార్టీ కార్యకర్త మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం



**బనగానపల్లె, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఖాన్ రైస్‌మిల్ వద్ద నివాసముంటున్న వైఎస్సార్‌సీపీ మైనార్టీ కార్యకర్త వెల్డర్ హాజీ కర్నూలు ఆసుప్రతిలో చికిత ్స పొందుతూ మృతి చెందారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ మృతుడి నివాసానికి వెళ్లి హాజీ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వెంట బాషా, గోపాల్, లియాఖత్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మెరుగ్గా పారిశుద్ధ్య పనులు



**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః** నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. బుధవారం రాజీవ్ గృహకల్ప, శ్రీవేంకటేశ్వర నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్యపనులను కమిషనర్ పరిశీలించారు. కృష్ణారెడ్డి నగర్‌లో శిధిలావస్థలకు చేరుకున్న రెండు 200 కెఎల్ వాటర్ ట్యాంకును పరిశీలించి వెంటనే మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. కమిషనర్‌తో పాటు ఆరోగ్యధికారి డా.వి.విశే ్వశ్వర్‌రెడ్డి, డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈ జనార్థన్ తదితరులు ఉన్నారు.

## భారీవర్షానికి మొక్కజొన్న రైతుల విలవిల



**పాములపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలో రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మొక్కజొన్న రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. మండలంలో వేల హెక్టార్‌లలో మొక్కజొన్న పంటను ఖరీఫ్ సీజన్‌లో సాగుచేశారు. అయితే ప్రతియేటా మొక్కజొన్న పంట కోత సమయంలో అల్పపీడనాలు అన్నదాతలను వెంటాడుతూనే ఉన్నాయి. రెండు రోజుల నుంచి మండలంలోని వేంపెంట, పాములపాడు, రుద్రవరం, భానుముక్కల, భానకచర్ల, మద్దూరు, మిట్టకందాల, ఎర్రగుడూరు, జూటూరు గ్రామాల్లో వర్షాలు కురుస్తుండడంతో అరుబయట ప్రాంతంలో ఆరబోసిన మొక్కజొన్న ధాన్యం వర్షా ర్పణం అయింది. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. తడిచిన మొక్కజొన్నను వ్యాపారులు కూడ కొనుగోలు చేయడం లేదని అన్నదాతలు అవేదన చెందుతున్నారు. ఏది ఏమైనా వర్షాలకు మొక్కజొన్న రైతన్నలు పడుతున్న కష్టాలు అన్నిఇన్నికావు మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని రైతు సంఘ నాయకులు కోరుతున్నారు.

## రైతులకు సేవ చేసే భాగ్యం కలిగింది



**నంద్యాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధిః** రైతు కుటుంబంలో పుట్టిన నాకు రైతులకు సేవ చేసే భాగ ్యం కలిగిందని ప్రముఖ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి అన్నారు. రాజకీయాల్లో 22 ఏళ్లుగా ప్రజలకు చేసిన సేవలకు తెలుగుదేశం పార్టీలో చేరిన అనతికాలంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాపై నమ్మకంతో ఏపీ మార్క్‌ఫెడ్ సభ్యులుగా నియమించడం ఆనందంగా ఉందన్నారు. ఈసందర్బంగా తాతిరెడ్డి తులసిరెడ్డిని అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.

## పెద్దకడుబూరులో అగ్ని ప్రమాదం

**- రూ.5లక్షల ఆస్తినష్టం**

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక ఎస్‌సి కాలనీ నందు మంచోలి శాంతిరాజుకు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని పూర్తిగా కాలి బూడిదై ఇంట్లో కట్టు బట్టలు కూడా మిగలలేదని బాధితులు విలేకర్ల ముందు వాపోయారు. కుటుంబసభ్యులు బయట ఉన్న సమయంలో మంటలు చెలరేగాయని చూసేలోపు గుడిసెలో మిరప పంట కోసం పెట్టుకున్న రూ.1లక్ష50 వేలు నగదు, బంగారు టిక్కు ఒకటి, డ్రాప్స్ కమ్మలు, రెండు జతల బుట్టల కమ్మలు, రెండు బంగారు ఉంగరాలు, 60తులాల వెండి తదితర వస్తువులు బీరువాలోనే కాలి బూడిదైపోయాయని కన్నీరుమున్నీరుగా విలపించారు. దాదాపు రూ.5లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు తెలిపారు. గ్రామస్తులు అప్రమత్తమై మంటలు ఆర్పేలోపు గుడిసె మొత్తం కాలిపోయిందన్నారు. నగదుతో పాటు ఇంటి పట్టాలు, సర్టిఫికేట్లు, ఇంజన్ మోటర్, కట్టుబట్టలు, చిరుదాన్యాలు కాలిపోయాయని వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నేత రమాకాంత్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి కోరారు.




## రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్‌ను కలిసిన అభిమానులు

**నందికొట్కూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రకటించిన నామినేటెడ్ పదవులలో నందికొట్కూరు నియోజకవర్గంలోని పగిడ్యాల మండలం వనములపాడు గ్రామానికి తెలుగుదేశం పార్టీ బీసిసెల్ నాయకులు మహేష్‌నాయుడుకు ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ పదవి దక్కింది. దీంతో ఆయన అభిమానులు, సన్నిహితులు బుధవారం నందికొట్కూరులో కలిసి అభినందనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహేష్‌నాయుడు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశాడని ఆయన చేసిన సేవలకు ప్రతి ఫలంగా డైరెక్టర్ పదవి దక్కిందన్నారు. ముఖ్యమంత్రికి, నారా లోకేష్‌బాబుకు, యం.పి.బైరెడ్డిశబరికి పార్టీ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## రాష్ట్ర అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యం..!



**ఆదోని, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే పార్థసారథి, టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ, మున్సిపల్ చైర్మన్ బోయ శాంత, అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, జనసేన ఇంచార్ ్జ మల్లప్ప, టిడిపి జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ భూపాల్‌చౌదరిలు అన్నారు. బుధవారం కల్లుబాయి ప్రాంతంలో ఎన్‌డిఏ ప్రభుత్వం వందరోజుల పాలన గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు అందచేశారు. వందరోజుల్లో తెదేపా ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని తెలియజేశారు.

# వడ్ల రామపురం గ్రామంలో... హర్షవర్ధన్ అనే బాలుడు మృతి

**: స్కూలుకు వెళ్లేందుకు సిద్ధమై అన్నం తినేందుకు నాయనమ్మ దగ్గరికి వెళ్లి కాలువలో పడి మృతి**

**: బాలుడి మృతి పట్ల తీరని సోకసంద్రంలో మునిగిన వడ్ల రామాపురం గ్రామం**

**: మల్లికార్జున శారదమ్మ దంపతుల కుమారుడిగా హర్షవర్ధన్**

**ఆత్మకూరు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** మృత్యువు ఏ వైపు నుంచి వస్తుందో ఎవరికి తెలియడం లేదు ఉదయాన్నే తల్లిదండ్రులతో కలిసి ఉండి పాఠశాలకు వెళ్లే సమయం ఆసన్నం కావడంతో చిన్నప్పుడు నుంచి నాయనమ్మ దగ్గర ఉండి పెరిగి కాస్త పెద్దగైన వెంటనే మృత్యు ఏదో ఒక రూపంలో వెంటాడి ఆరు సంవత్సరాల బాలుడిని నీటి కాలువలో పడి మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని వడ్ల రాంపురం గ్రామంలో నివాసముంటున్న మల్లికార్జున శారదమ్మల దంపతులకు జన్మించిన హర్షవర్ధన్ అనే బాలుడు నీటి కాలువలో పడి మృతి చెందాడు గ్రామంలో ఈ బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్నీటితో శోకసంద్రంలో మునిగారు గ్రామంలో చిన్నప్పటి నుంచి మల్లికార్జున తల్లిదండ్రుల దగ్గర పెరిగిన హర్షవర్ధన్ నాయనమ్మ ఊరు చివర్లలో పంట పొలాలలో గొర్రెలు మేపుకుంటూ జీవనం కొనసాగిస్తుంది రోజు లాగానే రాత్రంతా ఇంటి దగ్గర ఉండి పాఠశాలకు వెళ్లి వచ్చిన వెంటనే నాయనమ్మ దగ్గరికి వెళ్లి హర్షవర్ధన్ అనే బాలుడు ఆమె బాగోగులు చూసుకున్న వాడని హర్షవర్ధన్ తల్లిదండ్రులు తెలుపుతున్నారు ఈ విషయం గ్రామంలో తీవ్రమైన విషాద ఛాయలు నెలకొనడంతో గ్రామస్తులు అందరూ కన్నీటితో చివరి వీడ్కోలు చెప్పేందుకు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు

